## 11

## విజయవంతమైన మీ వివాహానికి ...

# దైవిక లక్ష్యాలను ఏర్పరచుకొనుట

మీరు వివాహము చేసుకొన్నప్పుడు, "మన జీవితములో మనము కలిసి ఏం చేయబోవుచున్నాము" అనే ప్రశ్నను ఎదుర్కొందురు. వివాహములో అన్నిటికంటే కూడా మీ లక్ష్యము దేవుని సంతృప్తి పరచుట మరియు పరలోకమునకు వెళ్ళుటయే అని మీరు నిర్ణయించుకొన్నప్పటికి[1] మీరు ఇంకా అనేక ప్రశ్నలను ఎదుర్కొందురు. అవి, మనము దేవునిని మేలైన రీతిలో ఎలా ప్రేమించగలము? "మనము ఏ పని చేద్దాము?"; "వ్యక్తిగత వృత్తిలో మనమేమి సాధించాలనుకుంటున్నాము?" అంతేకాక ధీర్ఘకాలిక పనులను గూర్చి నీవు నిర్ణయాలను చేయవలసి ఉంటుంది: మీరు ఎక్కడ నివసించాలి, వ్యవసాయము చేయాలా లేదా వ్యాపారమును ఏర్పాటుచేసుకొని వృద్ధి చేసుకొవాలా, రానున్న కాలములో మిమ్ములను మీరు పోషించుకోవడానికి మీరు ఏమి చేయాలి అని ఆలోచించాల్సి ఉంటుంది. ఎలా నీవు అటువంటి నిర్ణయాలను చేయగలవు? మీ వివాహము కొరకు మీరు ఎట్లు లక్ష్యాలను ఏర్పరచుకొందురు?

### లక్ష్యాలను ఏర్పరచుకొనుటకు గల అవసారాన్ని గుర్తించండి

లక్ష్యాలను ఏర్పరచుకొనుటకు గల అవసారాన్ని గుర్తించండి. "నీవు దేవునియందైనను లక్ష్యము కలిగియుండకపోతే నీవు దానిని ఖచ్చితముగా కొట్టెదవు" అని ఎవరో ఒకరు అన్నారు. తండ్రియైన దేవుని సేవించి పరలోకము చేరుకొనుటయే క్రైస్తవ జంట యొక్క అంతిమ లక్ష్యము. అయితే మిగిలిన లక్ష్యాలన్ని కూడా మార్పుకు లోనవుతుంటాయి. భవిష్యత్తు కొరకు మరియు మీ జీవితములో మీరు ఏమి సాధించాలనుకుంటున్నారో దానికొరకు ఎదురు చూస్తు ఆలోచించుటలో కొంత విలువ కలదు. H. Norman Wright ఇలా అన్నారు,

> లక్ష్యాలనేవి మీకు గమ్యాన్ని గూర్చిన జ్ఞానాన్ని అందించును. ఎందుకనగా అవి భవిష్యత్తుతో కూడినవి. అవి ప్రస్తుత మీ ఇబ్బందికర మరియు క్లిష్టపరిస్థితుల నుండి మిమ్ములను లేవనెత్తును. మీ దృష్టియంతయు రానున్న అనుకూలమైన వాటిపై ఉండును. ... లక్ష్యాలనేవి మీ సమయాన్ని మరింత ప్రభావవంతమైనదిగా ఏర్పరచుకొనడానికి మీకు సహకరిస్తాయి. ఏవి ప్రాముఖ్యమైనవో ఏవి ప్రాముఖ్యమైనవికావో, వేరుచేయడానికి అవి మీకు సహకరిస్తాయి.[2]

లక్ష్యములను కలిగిన వ్యక్తి తాను కావాలనుకొన్నవి సాధించుటకు ఎక్కువ సమయము కష్టపడి పనిచేయును. ఉదాహరణకు స్కూల్ టీచర్ కావాలనుకొన్నవాడు తాను రోజు చేస్తున్న పనిని పూర్తిగా వాయిదా వేసుకొని, డిగ్రీని సంపాదించుకోవటానికి చదువును కొనసాగిస్తాడు మరియు ధీర్ఘకాలములో ఎక్కువగా ఎక్కువ పరిణితిని సాధిస్తాడు.

### మీ జీవితములోని ప్రతిభాగములో మీరు మీ కొరకు లక్ష్యాలను కలిగియుండండి

మీ జీవితములోని ప్రతి భాగములో లేదా ప్రతి ప్రాంతములో లక్ష్యాలను

ఏర్పరుచుకొనుటను గూర్చి ఆలోచించండి. ఈ క్రింది ప్రతి ప్రాంతములోను నీవు లక్ష్యాలను ఏర్పరచుకొనవలెను:

(1) *మీ ఆత్మీయ జీవితము.* క్రీస్తు కొరకు మరియు సంఘము కొరకు కలిసి మీరేమి సాధించాలనుకుంటున్నారు?[3]

(2) *మీ వ్యక్తిగత జీవితము.* దేవుడిచ్చిన మీ తలాంతులను మరియు అభిరుచులను నీ వెట్లు అభివృద్ధి చేసుకొనగలవు?

(3) *మీ భౌతిక జీవితము.* భవిష్యత్‌లో ఎలాంటి వివాహన్ని కావాలను కుంటున్నావు?

(4) *మీ విద్య.* ఏ రకమైన విధ్యాభ్యాసము మీకు అవసరమైయుంది మరియు ఏ రకమైన విద్యను మీరు కోరుకొనుచున్నారు. మీ పిల్లల కొరకు ఎలాంటి విద్యా సంబంధమైన లక్ష్యాలను కలిగియున్నారు?

(5) *మీ వృత్తి మరియు వ్యాపారము.* మీ పనిలో మీరేమి సాధించాలనుకుంటున్నారు?

(6) *మీ సాంఘీక, చట్టపరమైన, మరియు రాజకీయ జీవితము.* నీవు నివసించే సమాజము కొరకు నీవేమి చేయాలనుకుంటున్నావు ఎలాంటి సమాజముతో సంబంధాన్ని ఏర్పరుచుకోవాలను కుంటున్నావు?

## ధీర్ఘ కాలిక – మరియు తాత్కాలిక లక్ష్యాలను అభివృద్ధిచేసుకోండి

ధీర్ఘ కాలిక మరియు తాత్కాలిక లక్ష్యాలను కలిగియుండండి. అయితే యేసును సేవించి, దేవుని సంకల్పమును నెరవేరుస్తు పరలోకము చేరుకొనుట మీ అంతిమ లక్ష్యమై యుండవలెను. ఇంకా ఈ లక్ష్యానికి అదనముగా (అనగా ఈ లక్ష్యము కొరకు శ్రమపడుతూనే) *ఈ జీవితము* కొరకైన కొన్ని ధీర్ఘకాలిక లక్ష్యాలను కలిగియుండవలెను: మీ పనిలో మీరేమి సాధించాలను కుంటున్నారో వీటన్నింటిని గూర్చిన లక్ష్యాలను కలిగి యుండవలెను. అంతేకాక నీ ధీర్ఘకాలిక లక్ష్యాలను సాధించటానికి ఉపయోగపడు కొన్ని తాత్కాలిక లక్ష్యాలను కూడా ఏర్పరుచుకోవాలి.

ఉదాహరణకు, మంచి సంతోషకరమైన, చిరకాలము ఉండే వివాహాన్ని కలిగియుండటమే మీ ధీర్ఘకాలిక గురియైయుంటే, వివాహానికి సంబంధించిన శీర్షికలు గల పుస్తకాలను చదవటము మరియు ప్రతి ఒక్కరినుండి దూరముగా మీరిద్దరు మాత్రమే ఉండగలిగే సమయాలను ఏర్పరుచుకొనుటయనేవి మీ తాత్కాలిక లక్ష్యాలలో భాగాలుగా ఉండవలెను.

## పరస్పర అంగీకార యోగ్యమైన లక్ష్యాలను ఏర్పరుచుకొను ప్రక్రియను వృద్ధిచేసుకోండి

ఒక ప్రభావంతమైన లక్ష్యాలను ఏర్పాటుచేయు మరియు నిర్ణయాలను తీసుకొను విధానమును ఉపయోగించండి. మీ లక్ష్యాలు మీ ఇరువురిపై ప్రభావము చూపుతాయి. కాబట్టి ఇరువురికి అంగీకారమైన లేదా సమ్మతిగల ఒక విధానమును ఏర్పరుచుకొని దానినే అంగీకరించవలెను.

## నిర్ణయాలు చేయుటలో భార్యభర్తల పాత్ర

నిర్ణయాలు తీసుకొనే విధానముపై ఎవరు ఆధిపత్యము కలిగియుండవలెను? బైబిల్ ప్రకారం భర్త కుటుంబానికి యజమానియై ఉన్నాడు. కాబట్టి (ఎఫెసీయులకు 5:22–24

చూడు), అతను తన భార్యను పరిగణలోనికి తీసుకొంటూ కుటుంబానికి అమలు పరచు ప్రధాన నిర్ణయాలను చేయవలెను. ఒక క్రైస్తవ భర్త తన భార్యకు ఏదైతే మేలైనదిగా ఉంటుందని అనుకుంటాడో ఎల్లప్పుడు దానినే చేయవలెను!

ఏది ఏమైనప్పటికి, ఆ సూత్రము పాటించుట కొంత వివాదాస్పదమైనదిగా ఉండును. క్రైస్తవ వివాహములో భాగస్వాములు ఇరువురు ఒకరికొకరు లోబడవలెను, కానీ భర్తయే నిర్ణయాలను చేయగల అంతిమ బాధ్యతను కలిగియున్నాడు. అతను తన భార్య యొక్క అవసరాలను మరియు కోరికలను తన మనస్సులో పెట్టుకొని నిర్ణయాలు చేయవలెను. అదే సమయములో దేవుడు కోరిన విధానములో అతడు తన కుటుంబాన్ని నడిపిస్తు దానికి కావలసిన వాటిని సమకూర్చుకొనునట్లు చేయగలిగినదేదో చేయుటకు అతను తాను చేయవలసినదంతయు చేయవలెను. చాలా సార్లు అయితే ఆమెకు, వివాహానికి మరియు కుటుంబానికి మేలైనదేమనగా, ఆమె యొక్క కోరికలకు సరిపడనప్పటికీ, అతని యొక్క తాత్కాలిక లక్ష్యాలను సాధించుటయే.

### భార్య యొక్క కలిగిన లక్ష్యాల సమస్య

భర్తకు లోబడుటలో క్రైస్తవ స్త్రీ కొన్నిసార్లు కొంత నిరుత్సాహానికి గురి అవుతుంది. దేవునికి అంగీకారమైన మార్గములో మరియు భార్య భర్తలకు ఇరువురుకు సమ్మతియైన మార్గములో ఒక స్త్రీకి సహకరించుటకు ఏమి చేయవచ్చు.

(1) *ఆమె తన జీవితములో కావలసినవాటి విషయములో సర్దుకొనిపోవచ్చు.* తన భర్తయొక్క పనిలో విజయాన్ని బట్టి సంతోషించుటకు మరియు క్రైస్తవ స్త్రీగాను, భార్యగాను తన యొక్క పాత్రలో సంతృప్తి పడునట్టుగా ఆమె తన గురిని మార్చుకొనవచ్చును.

(2) *ఆమె కొన్ని లక్ష్యాలను వాయిదా వేసుకొనవచ్చును.* క్రైస్తవ స్త్రీ తన భర్త అంగీకారములో తన లక్ష్యాలను వాయిదా వేసుకొనుట చాలా సామాన్యమైన నిర్ణయము. పిల్లలు చిన్నవారిగా ఉన్నప్పుడు తల్లి ఎక్కువగా సమయాన్ని ఇంటిలో గడపవలసివస్తుంది. కానీ వారు పెద్దవారైనప్పుడు ఆమె తిరిగి తనకు ఆసక్తికరమైనవాటిని తన భర్త యొక్క ప్రోత్సాహముతో సాధించవచ్చు, మరియు ఆమె తన లక్ష్యాలను సంపూర్ణము చేసుకొనడానికి ప్రయత్నించవచ్చును.[4]

(3) *కొంత కాలము ఆమె యొక్క లక్ష్యాలు ప్రాముఖ్యమైనవిగా ఉండవచ్చు.* మూడవ అవకాశమేమనగా, తన యొక్క భర్త ప్రోత్సాహముతో ఆమె పనిని సాధించవచ్చు.కొన్ని సార్లు భార్య ఆదాయమే కుటుంబానికి ముఖ్య ఆదాయ వనరుగా ఉండవచ్చు. కొన్ని సార్లు భర్త చాలా తక్కువ జీతం ఇచ్చువారి యొద్ద పని చేస్తుండవచ్చు, లేదా ఇంటిలో పిల్లలను సంరక్షిస్తుండవచ్చు. అలాటి ఏర్పాటు జరిగినప్పుడు అట్టిది లేఖనములను అతిక్రమించకుండ నుండవలెను.[5]

### లక్ష్యాల మార్పును అనుమతించుడి

కాలానుగుణముగా మీ లక్ష్యాలు మార్పుచెందుతాయని గుర్తించండి. జీవితమును గూర్చి మార్పులేని విషయమేమనగా, జీవితము దాని మార్పు కాలము గడుస్తున్నకొలది ప్రజలు మార్పుచెందుతూ ఉంటారు. భార్య భర్తలు ఇరువురు క్రొత్త ఆసక్తికరమైన అంశాలను

అభివృద్ధి చేసుకొంటారు. దీనికి అదనముగా *పరిస్థితులనేవి* మార్పుచెందుతుంటాయి. అతను చేయాలనుకున్నది బహుశా సాంకేతిక పురోగతి వలన తొలగించబడవచ్చు. ఉద్యోగ అవకాశాలు లేకపోవుట, ఆర్థికంగా వెనుకబడుట, వ్యక్తిగత సమస్యలు, పిల్లల అనారోగ్యము, కుటుంబ సమస్యలు, వీటిలో ఏదైనా సరే వారు కలిగియున్న అన్యోన్యజీవితాన్ని తలక్రిందులు చేయవచ్చు.

మార్పు సంభవించినప్పుడు, నీ లక్ష్యాలను గూర్చి నీవేమి చేతువు? మీ లక్ష్యాలు సమయానుకూలముగా మార్చుకునేవిగా ఉండాలి. ఉదాహరణకు, ఒక మనుష్యుడు తన ఉద్యోగమును విడిచి వేరొక ఉద్యోగమును వెతుక్కొనుట న్యాయపరముగా సాధారణమైనది. తరచూ, పురుషుడిగా తన వయస్సు మరియు పరిస్థితులు మార్పుచెందుతుంటాయి; కాబట్టి ఎక్కువగా డబ్బును సంపాధించుటపై తన దృష్టి సాధించుటకు బదులు ఇతరులకు సహాయపడు ఉద్యోగాలపై తన దృష్టిని సాధించవచ్చు – ఉదాహరణకు: సువార్తికుడుగా బోధకుడిగా లేదా సలహాదారునిగా ఉండవచ్చు. అటువంటివి జరిగినప్పుడు సాధారణంగా లక్ష్యాలు కూడా మారుతాయి. క్రైస్తవ జంట వారే ప్రధాన నిర్ణయము చేసినను అది ఇరువురికి పరస్పర అంగీకారయోగ్యమైనదిగా ఉండటమే వారి యొక్క ప్రధాన లక్ష్యమై యుండవలెను.

పరిస్థితులను బట్టి లక్ష్యాలనేవి మార్పుచెందుతుంటాయి కాబట్టి మీరు మీ భార్య ఒక జంటగా తరచూ మీ లక్ష్యాలను తిరిగి భేరీజు వేసుకొనుటయనేది మంచి ఆలోచన: “మనము మన లక్ష్యాలను చేరుకుంటున్నామా?”; “మన లక్ష్యాలు ఎలా మార్పు చెందవలెను”; “ఏ లక్ష్యాలను మనము విడిచిపెట్టాలి?”; “ఏ లక్ష్యాలను మనము క్రొత్తగా జతపరచుకోవాలి?” అనే ప్రత్యేక ప్రశ్నలను చర్చించడానికి భార్యభర్తలు ప్రతి సంవత్సరము ప్రణాళిక కలిగియుండవలెను.

## దేవుని నడిపింపును వెదకండి

లక్ష్యాలను ఏర్పరుచుకొనుటలో మరియు నిర్ణయాలను చేయుటలో దేవునిని పరిగణలోనికి తీసుకొనండి. భార్యభర్తలుగా మీరు చేయు ప్రతి నిర్ణయములో కూడ ఆయనను సేవించుట మరియు సంతోషపరుచుట మొట్టమొదటి జాగ్రత్తయై లేదా ఆలోచనయై యుండవలెను.

(1) *లక్ష్యాలను ఏర్పరుచుటను* గూర్చి ఆలోచించేటప్పుడు ఆయన నడిపింపునకై ప్రార్థన చేయండి; ఆయన నాయకత్వము కొరకు వెదకండి. ఆయనేమి చేయాలని కోరుకుంటున్నాడో అది నీవు చేయాలనుకుంటున్నావని ఆయనకు తెలుపు. ఫిలిప్పీయులకు 4:6 ఇలా తెలుపుచున్నది, “దేని గూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన. విజ్ఞాపనములచేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి.”[6]

(2) *మీ లక్ష్యాలను చేరుకొనుటలో ఆయన యొక్క సహాయమునకై ప్రణాళిక చేయండి.* దేవుని కొరకును మరియు ఆయన సంఘ అభివృద్ధి కొరకును పెద్ద ప్రణాళిక చేయుము. మీరు సాధించటానికి సాధ్యమైనదానికంటే ఎక్కువ సాధించటానికి ప్రయత్నము చేయండి దేవుడు మీరు ఉహించిన దానికంటే మీతో ఎక్కువ చేయించగలడని నమ్మండి. ఫిలిప్పీయులకు 4:13 (“నన్ను బలపరచువాని యందే నేను సమస్తమును చేయగలను”) మరియు ఎఫెసీయులకు 3:20 “([దేవుడు] మనలో కార్యసాధకమైన తన శక్తి చొప్పున మనము అడుగు వాటన్నిటికంటెను, ఉహించువాటన్నిటికంటెను అత్యధికముగా చేయ శక్తిగల దేవుడు” వంటి లేఖనాలను పరిగణలోనికి తీసుకొనుము).

(3) *ఆయన దైవకృతమైన నడిపింపును అంగీకరించుటకు సిద్ధపడండి.* దేవుడు మాట తప్పని వాడని క్రైస్తవులు నమ్ముతారు. మీ ప్రణాళికలను గూర్చి మీరు ప్రార్థించేటప్పుడు ఆయన కొన్ని ద్వారాలను మూయవచ్చు లేదా తెరవవచ్చు. దేవుడు నీ జీవితములో ఏమి చేయుచున్నాడో తెలియదు కాబట్టి ఆ తెరచిన మరియు మూయబడిన ద్వారాలను దేవుడు ఏమిచేయాలని కోరుకుంటున్నారో తెలిసికొనుటకు సహకరించు మార్గాలుగా చూడుము.

ఉదాహరణకు, క్రైస్తవునిగా తమ లక్ష్యాలను చేరుకొనుటలో వారు కొన్ని ఇబ్బందులను, నిరుత్సాహమును మరియు చివరికి విశాధాలను కూడ ఎదుర్కొనవలసి వస్తుందని తప్పక గుర్తించుకొని జాగ్రత్తపడవలెను. ఏది ఏమైనప్పటికి దేవుడు దైవికముగా తన ప్రజలను కష్టాలగుండా నడిపించును. మీ జీవితములో ఏమి జరిగినప్పటికిని మీకు జరుగుచున్నవన్ని కూడ దేవుడు సమకూర్చినట్లుగా దానిని ఎట్లు చేయవలెనో దేవుడు మీకు తెలుపునని తప్పక నమ్మవలెను (రోమీయులకు 8:28).

## ముగింపు

మీరు పెండ్లి చేసుకొన్నప్పుడు, జీవితము సుడిగుండాలలో కొట్టుకొనిపోవుట లేదా ఒక ఉద్దేశము చొప్పున జీవించుట అని నీవు నీ భాగస్వామి కలిసి నిర్ణయించుకొనవచ్చు. భవిష్యత్తును గూర్చి ప్రణాళిక చేయని ప్రజలకు కొన్ని సార్లు దేవుని యొక్క కృపను బట్టి అద్భుతమైన ఆశీర్వాదములు వస్తుంటాయి – కాని నీకు కూడా అలాగే జరగాలని ఆధారపడి ఎదురుచూడకూడదు కానీ వివాహములో నీ భాగస్వామి కలిసి ఇరువురికి పరస్పర సంతృప్తికరమైన లేదా అంగీకారమైన, మరియు మీకు పరిపూర్ణతను అలాగే దేవునికి మహిమను తెచ్చు దీర్ఘకాలిక మరియు తాత్కలిక లక్ష్యాలను సాధించుటకు కలిసి ప్రణాళిక చేయవలెను. చేయుటకు నిర్లక్ష్యము చేయుట వ్యక్తి గత మరియు భౌతిక వైఫల్యాన్ని ఆహ్వానించుటయగును.

సూచనలు

[1]"ఆత్మీయ పునాదిపై మీ వివాహమును నిర్మించుకొనుట" అను పాఠమును పునర్విచారణ చేయండి. [2]H. Norman Wright, *So You're Getting Married* (Ventura, Calif.: Regal Books, 1985), 114. [3]పౌలు ఒక లక్ష్యాన్ని కలిగియున్నాడు: "... అయితే ఒకటి చేయుచున్నాను, వెనుక ఉన్నవి మరచి ముందున్న వాటికొరకై వేగిరపడుచు క్రీస్తుయేసునందు దేవుని ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమానమును పొందవలనని గురియొద్దకే పరుగెత్తుచున్నాను" అని చెప్పాడు (ఫిలిప్పీయులకు 3:13బి, 14; 1 కొరింథీయులకు 9:26, 27 కూడ చూడు). ఆయన తన లక్ష్యాన్ని సాధించునట్లుగా 2 తిమోతి 4:7, 8లో దృఢపరచబడింది. మీ అత్మీయ లక్ష్యాలలో "ఆయన [క్రీస్తు] సారూప్యము గలవారవుటకు నిర్ణయించుకొనుటను" (రోమీయులకు 8:29); మరియు "ప్రేమ గలిగి సత్యమును చెప్పుచు క్రీస్తువలె ఉండుటకు మనమన్ని విషయములలో ఎదుగుటను" (ఎఫెసీయులకు 4:15); మరియు "క్రీస్తు నందు సంపూర్ణునిగా" ప్రత్యక్షపరచబడుటను (కొలొస్సయులకు 1:28); మరియు క్రీస్తువలె నుండుటకు (1 కొరింథీయులకు 11:1, 1 పేతురు 2:21) ఒక లక్ష్యముగా చేసుకొనుడి. ఇతరులకు సువార్తను ప్రకటించుట ద్వారా క్రీస్తు ఆజ్ఞలను నెరవేర్చుటకై నీ వంతు నీవు పనిచేయవలెను (మత్తయి 28:19, 20). "నేను క్రీస్తుతో కూడ సిలువ వేయబడియున్నాను; ఇంకనూ జీవించువాడను నేను కాను, క్రీస్తు నాయందు జీవించుచున్నాడు" (గలతీయులకు 2:20బి) అని చెప్పుటయే మీ అంతిమ లక్ష్యము కావలెను. [4]హెరిటేజ్ క్రిస్టియన్ కాలేజ్ ఇనస్ట్రక్టర్ అయిన సిస్తియాగై అనువారు స్త్రీ కలిగియున్న శక్యమైన విషయము ఒకటి నాకు పంపించారు. ఒక స్త్రీ తన జీవితాన్ని 3 భాగాలుగా విభజించుకోవచ్చు అనే ఆలోచననూ చెప్పినట్లుగా చెప్పింది. ఆ మూడుభాగాలు మొదటి 20 సంవత్సరాలలో స్త్రీ ఎదుగుటలో గడపవచ్చునని, రెండవ 20 సంవత్సరములో ఆమె తన కుటుంబాన్ని, భర్తను పిల్లలను ప్రోత్సహిస్తూ వారి శ్రేయస్సు కొరకు గడపవచ్చు. మూడవ 20

సంవత్సరాలు తన కుటుంబముపై మాత్రమే కాక, ఇతరులపై దృష్టిసాధించటానికి ఉపయోగించవచ్చు. ఆమె పూర్తి సమయము సంఘములో, సమాజము శ్రేయస్సు కొరకు పనిచేయవచ్చు అని చెప్పింది. (Cynthia Guy, personal conversation with author, Heritage Christian University, Florence, Alabama, August 2005.) [5]స్త్రీ కుటుంబానికి మూల ఆదాయ వనరుగా ఉన్నప్పటికి భర్త ఇంకను "స్త్రీకి శిరస్సుగా" ఉండవచ్చు (ఎఫెసీయులకు 5:22–24) మరియు ఆమె కూడ ఆయనకు విధేయురాలై "గృహ పరిపాలన" చేయవచ్చు (1 తిమోతి 5:14; తీతుకు 2:5 చూడు). [6]మత్తయి 7:7, 8; 1 యోహాను 5:14 చూడు.